క్లుప్తంగా

21న బంద్

మునుగోడు: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 21 చేపట్టే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సైదులు కోరారు. సోమవారం మునుగోడులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాలలకు మద్దతు ఇస్తూ ప్రతి వ్యాపారి తమ దుకాణాలను స్వచ్ఛందగా మూసివేయాలన్నారు. పార్టీలకు అతీతంగా మాలలు అంతా బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో తెలగమల్ల యాదగిరి, ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీరామ్‌గౌడ్



నియామకపత్రం అందుకుంటున్న శ్రీరామ్

మర్రిగూడ: అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చెరుకు శ్రీరామ్‌గౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల్లో సంఘం అధ్యక్షుడు వేములయ్య గౌడ్ చేతులమీదుగా శ్రీరామ్‌గౌడ్ నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో సుర్వి రవీందర్‌రెడ్డి, ముద్దగోని నాగేష్‌కుమార్, పందుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నల్లగొండ: కోల్‌కతాలో మెడికల్ కాలేజీ డాక్టర్‌పై సామూహికంగా లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నిందితుల దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్, మదార్, యూసుఫ్, విశ్వనాథుల లెనిన్‌బాబు, డాక్టర్ కోటిలింగం, డి.పాండరి తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



మెడల్స్, సర్టిఫికెట్లతో విద్యార్థులు

నల్లగొండ టూటౌన్: టైగర్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నిర్వహించిన నాలుగో జాతీయస్థాయి ఓపెన్ కుంఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్లగొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు గోల్డ్ మెడల్స్, బ్రాంజ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను షావోలిన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

వృథాగా పోతున్న కృష్ణా జలాలు



కొంపల్లిలో పైపులైను పగిలి వృథాగా పోతున్న కృష్ణా జలాలు

మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామంలో పైపులైను పగిలి దాదాపు 20 రోజులుగా కృష్ణా జలాలు వృథాగా పోతున్నాయి. ఆ గ్రామంలోని మిషన్ భగీరథ నీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే పైపు పగిలి నిరంతరాయంగా నీరు పారుతుంది. నీటి వృథాతో పాటు రోడ్డంతా బురద మయంగా మారింది. పగిలిన పైపునకు మరమ్మతులు చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

నిలిచిన విద్యుత్ సరఫరా

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి విద్యుత్ సరఫరా నాలుగు గంటలు నిలిచిపోయింది. నకిరేకల్ మెయిన్ రోడ్‌లో ఎస్‌ఎల్‌ఎన్ షాప్ సమీపంలో 11కేవీ విద్యుత్ లైన్ తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సోమవారం సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 10. 30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పట్టణంలో అంధకారం నెలకొంది. విద్యుత్ అధికారులు లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత

- సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు
- తిప్పర్తి పీహెచ్‌సీలో సరిపడా లేని మందులు
- ప్రైవేట్ ఆస్పత్రులకు క్యూ కడుతున్న రోగులు



తిప్పర్తి పీహెచ్‌సీ భవనం

తిప్పర్తి : సీజనల్ వ్యాధులతో ప్రస్తుతం మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ గ్రామంలో చూసినా రోగులు మంచాన పడిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. వేలకు వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకునే స్థోమత లేక పేద ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తున్నారు. అయితే తిప్పర్తి మండలంలోని పీహెచ్‌సీతోపాటు సబ్ సెంటర్లలో మందుల కొరత ఉండడంతో రోగులు తిప్పలు తప్పడం లేదు.

వివిధ రకాల రోగాల బారిన ప్రజలు..

తిప్పర్తి మండలంలో ఒక పీహెచ్‌సీతోపాటు 9 హెల్త్ సబ్ సెంటర్‌లు ఉన్నాయి. తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు కనీసం 100 నుంచి 150 మంది ఓపీ నమోదవుతోంది. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌తోపాటు విపరీతమైన ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు. అయితే వీరు వైద్య చికిత్స కోసం ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్లకు, పీహెచ్‌సీకి వెళితే సరియైన వైద్యం లభించడం లేదు.

నిలిచిన మందుల సరఫరా

మండల వ్యాప్తంగా ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి క్యూ కడుతున్నారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత ఉండడం వల్ల ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్సకు వేలకువేల రూపాయలు ఖర్చవుతున్నాయిని నిరుపేద రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మూడు నుంచి నాలుగు నెలలుగా మందులు కొరత వేధిస్తోంది. పెయిన్ కిల్లర్ ట్లాబెట్ల సరఫరా మూడు నెలలుగా నిలిచిపోయింది. గ్యాస్‌కు సంబంధించిన ట్యాబ్లెట్లు రెండు నెలలుగా సరఫరా కావడం లేదు. కంటికి సంబంధించిన చుక్కల మందులు నాలుగు నెలలుగా అందుబాటులో లేవు. దీంతోపాటు సిరంజీల కొరత ఏర్పడింది. సిరంజీల సరఫరా అరకొరగా మాత్రమే జరుగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి తిప్పర్తి మండలంలోని పీహెచ్‌సీతోపాటు సబ్ సెంటర్లకు సరిపడా మందులు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మందుల సరఫరా నిలిచిపోయింది



పెయిన్ కిల్లర్, గ్యాస్, ఐడ్రాప్స్ సరఫరా నిలిచిపోయింది. ఉన్న మందులనే రోగులకు సర్దుబాటు చేస్తున్నాం. త్వరలో అన్ని రకాల మందులు సరఫరా అవుతాయి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నాం. విష జ్వరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పర్యటించి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అవసరమైన చోట క్యాంపులు ఏర్పాటు చేసి దోమల నివారణ మందులను పిచికారీ చేస్తున్నాం.

– డాక్టర్ ప్రదీప్‌బాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి, తిప్పర్తి

● ఆనందోత్సాహాలతో రాఖీ పండుగ

రాఖీ పండుగను జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. బస్టాండ్లు, స్వీట్ సెంటర్లలో సందడి కనిపించింది.

–సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : ఎమ్మెల్యే వేముల వీరేశానికి రాఖీ కడుతున్న కౌన్సిలర్ చౌగోని రజిత



నల్లగొండ టూటౌన్: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి



నల్లగొండ టూటౌన్: చాడ కిషన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమణులు

భక్తిశ్రద్ధలతో గాయత్రీ హోమం



చిట్యాల : యజ్ఞోపవీత ధారణ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలీలు



కట్టంగూర్ : హోమంలో పాల్గొన్న పద్మశాలీలు



చండూరులో..

కట్టంగూర్ : మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో సోమవారం పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గాయత్రీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గణాధిపతి, భక్తమార్కండేయ స్వామి పూజ, గాయత్రీ హోమం నిర్వహించారు. అనంతరం పద్మశాలీ కులస్తులు నూతన జంధ్యాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గోశిక అంజన్‌కుమార్, గంజి వెంకటేశ్వర్లు, గంగయ్య, నల్ల పాండరి, ముశం ఉమేష్, పుల్లయ్య, కడవేరు మల్లికార్జున్, రాపోలు మల్లయ్య, వెంకటేశ్వర్లు, బొమ్మ రాములు, గోశిక ఉమాపతి, వీపూరి రవీందర్, బాల్నె శాంతి, గర్దాస్ హరీష్, నరేందర్, సతీష్ ఉన్నారు.

యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం

చిట్యాల: నేరడ గ్రామ పద్మశాలీ సంఘం, చిట్యాల మార్కెండేయ పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. చిట్యాల శివాలయంలో, నేరడలోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞోపవీత ధారణ కార్యక్రమంలో పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సామూహిక రక్షబంధన్ కార్యక్రమం నిర్వహించారు. మార్కెండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, పున్న పాండు, చేపూరి శ్రీనివాస్, చిలుకూరి ప్రసాద్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నూలు పుట్టిన రోజు వేడుకలు

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేశ్వర స్వామి ఆలయంలో నూలు పుట్టిన రోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా గాయత్రీ యజ్ఞంలో చేనేత కుటుంబాలు వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, గుర్రం భిక్షమయ్య, జూలూరు ఆంజనేయులు, గంజి శ్రీనివాసులు, చెరిపెల్లి అంజయ్య, కోడిగిరి బాబు, గుంటి వెంకటేశం, గంజి యాదగిరి, చిలుకూరు శ్రీనివాసులు, చిలుకూరు రామ్మూర్తి, గంజి నరసింహ, వెంకటేశం, రాపోలు వెంకటేశం, పులిపాటి గోపయ్య, రావిరాల శ్రీను, కోమటి ఓంకారం, ఏలే సుధాకర్, చిరుపెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

నల్లగొండ టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కేక్ కట్ చేసి ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గడియారం సెంటర్‌లో డాకురే చిత్రపటానికి ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, పుట్ట మోహన్ రెడ్డి, కంది భజరంగ్ ప్రసాద్, కొత్తపల్లి శ్రీమన్నారాయణ, లక్ష్మణ్, గుమ్మడవెల్లి శ్రీను, రంగా విజయ కుమార్, కుందారం శ్రీనివాస్, అవురోజు మల్లేష్ పాల్గొన్నారు.

చిట్యాల: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని చిట్యాల మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవనబోయిన సైదులు ఆధ్వర్యంలో సోమవారం చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి అసోసియేషన్ జిల్లా సలహాదారుడు యేళ్ళ భయ్యన్న పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి కురాకుల సుధీర్, కోశాధికారి చొప్పరి లింగస్వామి, సలహాదారులు గాలి యాదగిరి, మెండె నర్సింహ, ఉపాధ్యక్షుడు గంజి వేణు, చిత్రబోయిన రవి, పంగరెక్క ప్రణయ్ పాల్గొన్నారు.

చండూరు : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం చండూరులో ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని వేద స్టూడియోకు చెందిన తుమ్మల ఆంజనేయులుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో తోటి ఫొటోగ్రాఫర్లు రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మొగుదాల వెంకటేష్‌గౌడ్, కొత్త అంజిబాబు, ఇడికోజు వెంకటాచారి, పిట్టల రాంబాబు, ఏలే శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కనగల్ ఎస్‌ఐ విష్ణు సోమవారం కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జెట్టి రాజు, సంఘం ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన నాగరాజు, ఉపాధ్యక్షులు సురిగల శ్రీహరి, కార్యవర్గ సభ్యులు బచ్చగోని శివరాజు, చిన్నపాక విష్ణు, సతీష్, మహేందర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్లు సోమవారం కట్టంగూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ కేక్ కట్ చేసి ఫొటోగ్రాఫర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి శ్యామల తుకారం, గౌరవ సలహాదారుడు గుడిసె రవి, వీరాలాల్, ఉపాధ్యక్షులు వేముల బొబ్బలి రాజాగౌడ్, శ్రీరామోజు సత్యనారాయణచారి, శిగ శ్రీను, నల్ల నరేష్, శేఖర్, యర్కల వాసు ఉన్నారు.



నల్లగొండ టౌన్: కలెక్టరేట్‌లో కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్



కనగల్: ఫొటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న ఎస్‌ఐ విష్ణుమూర్తి



చండూరు : కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు



చిట్యాల : లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్స్



కట్టంగూర్ : కేక్ కట్‌చేస్తున్న తహసీల్దార్ ప్రసాద్

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



చిట్యాల: ఆర్థిక సహాయం అందజేస్తున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు



మునుగోడు: ఆర్థికసాయం అందజేస్తున్న శేఖర్

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.20 వేల నగదును సోమవారం ఆ ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, చెరుకు సైదులు, జన్నపాల శ్రీను, ఉయ్యాల నరేష్, మహేష్, జనార్దన్ పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల మున్సిపాలిటీలోని రెండో వార్డుకు చెందిన బిక్కుమియా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో సోమవారం బిక్కుమియాను ఆ వార్డు బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కోనేటి ఎల్లయ్య పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన కొంపల్లి యాదయ్య–నర్సమ్మ దంపతుల కుమార్తె వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టికొటి శేఖర్ సోమవారం రూ.15 వేల ఆర్థికసాయం అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పీఏసీఎస్ డైరక్టర్ వట్టికొటి వెంకటేష్, పాలకూరి యాదయ్యగౌడ్, కర్నాటి వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నల్లగొండ: పట్టణంలోని 13వ వార్డు విద్యుత్ నగర్ కాలనీకి చెందిన కీర్తి లలితకు రూ.20 వేలు, గుమ్మడవెల్లి శ్రీనివాస్‌కు రూ.60 వేలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డిలకు కీర్తి లలిత, శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన మెండ మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా మాజీ మంత్రి హరీష్‌రావు చొరవతో మంజూరైన రూ.13,500 చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ బాధితుడికి అందచేశారు. అదేవిధంగా మర్రిగూడ మండలానికి చెందిన రమావత్ రాకేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సహకారంతో మంజూరైన రూ.27వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు అందజేశారు. వెంకటంపేట దశరథ, పగడాల నగేష్, వెంకటంపేట నర్సింహ, శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు మోదుగు రాజేందర్‌రెడ్డి రావుల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.



నల్లగొండ : చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నరేష్

వేములపల్లి (మాడుగులపల్లి): మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మండలానికి చెందిన బొంగరాల నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ స్వామి నియామకం పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిరి సతీష్, వంటిపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

శాలిగౌరారం: మండలంలోని తక్కెళ్ళపహాడ్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, కాంగ్రెస్ నాయకుడు అబ్బగోని సత్తయ్య(80) మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి అన్నారు. సోమవారం సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబీకులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట షేక్ ఇంతియాజ్, తీర్పారి మల్లయ్య, జానయ్య, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అన్నప్రసాద వితరణ

నల్లగొండ టూటౌన్: రక్షాబంధన్ సందర్భంగా పానగల్‌లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో విద్యార్థులకు సోమవారం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ రాములునాయక్ హాజరై మాట్లాడుతూ రక్షాబంధన్ రోజు విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జగిని టెక్స్‌టైల్స్ యజమాని జగిని వెంకన్న, నాగసేనారెడ్డి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : లయన్స్‌క్లబ్, నవ్య క్లబ్‌ల ఆధ్వర్యంలో నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. దాత ఉప్పల సంతోష్‌కుమార్, వేదవతి, క్లబ్ అధ్యక్షులు ప్రకాష్‌రావు, రమాదేవి, ప్రతినిధులు సూర్యచందర్‌రావు, యాదయ్య, ఆంజనేయులు, యాదగిరిరెడ్డి, సూర్యకుమార్, రాంరెడ్డి, ప్రభాకర్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

నకిరేకల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నకిరేకల్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబన్‌సాహెబ్‌గూడెం నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ చైర్పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ కమిషనర్ బాలయ్య, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం



బదిలీపై వచ్చిన అధికారులతో అదనపు కలెక్టర్, గెజిటెడ్ అధికారులు

నల్లగొండ: జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన అధికారులను సోమవారం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి మహ్మద్ అలీ, జాకీర్ అలీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కనులపండువగా మాస కల్యాణం



చెర్వుగట్టు ఆలయంలో మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సురేశ్‌శర్మ, సతీష్‌శర్మ, అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో చైర్మన్ మేకల అరుణ రాజిరెడ్డి, డైరెక్టర్‌లు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో..

నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మాస కల్యాణాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్ ఆమోదించాలి

చండూరు : మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బుర్కల శేఖర్, బుర్కల నవీన్, శంకర్, నగేష్, జంగయ్య, మారయ్య పాల్గొన్నారు.